# గ్రామీణ ప్రజలకు చేరువలో ఉచిత వైద్య సేవలు

రాజేంద్రనగర్,మార్చి14 (ప్రజాదర్బార్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మేళాను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం చేరువ చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

ఆదివారం,మార్చి,15,2026 పేజీలు : 8


# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగాలి..

## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి14: జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఆదిలాబాద్ పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డులో ఉన్న సరస్వతి శిశు మందిర్, వినాయక్ చౌక్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి గదిని తిరుగుతూ పరీక్ష జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వెలుతురు, ఫ్యాన్లు, తాగునీరు, బెంచీలు వంటి కనీస మౌలిక వసతులు ఉన్నాయా లేదా అని స్వయంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీస్తూ.. హాజరు



శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. "విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాసేలా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పరీక్షలు ముగిసే వరకు ఇదే అప్రమత్తత కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణతహసీల్దార్ శ్రీనివాస్, ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ వేం నరేందర్ రెడ్డిని కలిసిన గండ్రత్ సుజాత....

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి14: రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత ఆశన్న శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనను శాలువ తో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయనతో చర్చించారు .క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఎంపీ ఆమెను కోరారు.



# జిల్లా లో గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు

## - డిమాండ్ కు అనుగుణంగా లభ్యత- గ్యాస్ సరఫరాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు- తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్,ఇతర సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరాపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా స్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ (డీఎల్ఈ ఎస్ఎంసీ) సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (12) గ్యాస్ ఏజెన్సీల పరిధిలో లక్షా అరవై వేల గ్యాస్ కనెక్షన్లు కలవని,డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయన్నారు.అనవసరంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలెవరూ కూడా ఆందోళన చెందవద్దు అని,డిమాండ్ కు అనుగుణంగా గ్యాస్ లభ్యత ఉందని తెలిపారు.కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని,వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు,ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని,డొమెస్టిక్



సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సూచనల ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి, అలాగే రూరల్ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధి అనంతరం మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని వివరించారు.అదే విధంగా అక్రమ గ్యాస్ తరలింపుపై సమాచారం అందించేందుకు గాను కలెక్టరేట్ లో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్ కి ఓటీపీ చెప్పి సహకరించాలని,వారి విధులకు ఎవరైనా ఆటంకం కలిగించినట్లయితే,అలాంటి వినియోగదారులపైన కూడా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.ఎల్పీజీ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాలని,గ్యాస్ ఏజెన్సీల వద్ద,ఆన్లైన్లో కానీ గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్ (లేదా) యాప్ లో గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు.అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, సోషల్ మీడియా,వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వార్తలను నమ్మవద్దని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం,వెంకన్న,జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, హసీనా బేగం,విక్రమ్,డీఏఓ అంబికా సోనీ,డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు,డీడబ్ల్యూఓ కోదండరాములు,ఇతర సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్,సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

హైదరాబాద్, మార్చి 14 (ప్రజా దర్బార్) : ప్రాచీన భారతీయ గణిత సంపద, ముఖ్యంగా వేద గణితం ఆధునిక గణన పద్ధతులకు ప్రపంచవ్యాప్తంగా ప్రేరణగా నిలుస్తుందని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొ.ఇటికల పురుషోత్తం అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ఓయూ కామర్స్ విభాగం సీనియర్ ప్రొ.డి.చెన్నప్ప, ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసెర్చ్ స్కాలర్, ఎన్ఎస్ఎస్ యూత్ మోటివేటర్ డా.రవితేజ చౌహాన్ లతో కలసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త డా.సాయికిరణ్ కు భారతికృష్ణ తీర్థ మహారాజ్ స్మారక గణిత ప్రతిభ పురస్కారం-2025ను శాలువా పూలమాల జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో డా.శ్యాంసుందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజవల్లి తోకలసి ప్రొ.పురుషోత్తం అందజేశారు.




# పునరావాస గృహాల మధ్య ముళ్ళ చెట్లు తొలగింపు..





అలంపూర్ నియోజకవర్గం మార్చి 14, ప్రజా దర్బార్ :రాజోలి పునరావాస గృహాల మధ్య విపరీతంగా పెరిగిన ముళ్ళ కంపచెట్లను శనివారం గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి, ఉపసర్పంచ్ సంధ్య శ్రీరామ్ రెడ్డి లు తొలగించారు. గతంలో అనేకసార్లు పునరావాస గృహాల మధ్య కంపచెట్లు విపరీతంగా ఉండటంతో ..విషసర్పాలు సంచరిస్తున్నా యని పునరావాస గృహాల ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయడంతో నేడు నూతన పాలకమండలి వారి ఆధ్వర్యంలో.. మొదటిగా జెసిబి కి పూజలు నిర్వహించి అనంతరం జెసిబి సహాయంతో కంపచెట్లను తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్, ఉప సర్పంచ్ తెలియజేశారు. గృహాల మధ్యనున్న కంపచెట్లను తొలగించడంతో పునరావాస గృహాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఇది మా కర్తవ్యం అని నూతన పాలకమండలి వర్గం పేర్కొన్నారు..

# పెద్దంపల్లె గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



హుజురాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, మార్చి 14 (ప్రజాదర్బార్): పెద్దంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు పెద్దంపల్లి గ్రామం సర్పంచ్ ఏగీత పద్మ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బోనాల పండుగ వేడుకలు జరిగాయి. ఈ బోనాల ఉత్సవంలో గ్రామస్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు కొత్త కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో వండిన నైవేద్యాన్ని (బోనం) తలపై మోస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారూ. శివసత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో కోలాహలం నెలకొంది. స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ, బద్ది పోచమ్మ తల్లులను దర్శించుకుని, గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం

## జేబీఆర్ కళాశాలల్లో మహిళల భద్రతపై చైతన్యం

చేవెళ్ల, మార్చి 13 (ప్రజాదర్బార్): మహిళల భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో చేవెళ్ల డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో జేబీఆర్ విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల , జేబీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ), జేబీ ఫార్మసీ కళాశాల లలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మహిళల భద్రత, వేధింపుల నివారణ, చట్టపరమైన హక్కులపై వివరించారు.జేబీఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.జే. గాయత్రి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మహిళల రక్షణలో చట్ట అమలు సంస్థల పాత్ర, వ్యక్తిగత భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ బి. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ షీ టీమ్స్ పనితీరు, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, వేధింపులు ఎదురైనప్పుడు ఎలా స్పందించాలి, తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, అవస రమైనప్పుడు హెల్ప్‌లైన్‌లు, ఫిర్యాదు వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచిం చారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియో గించాలని, అనుమానాస్పద లేదా అనుచిత ప్రవర్తన గమనించిన వెంటనే అధికారు లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన షీ టీమ్స్ అధికారులను కళాశాల యాజమాన్యం అభినందించింది.



# - కట్టుదిట్టమైన భద్రత మధ్య పదో తరగతి ప్రశ్నాపత్రాల తరలింపు




రంగారెడ్డి 14 మార్చి (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పదో తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలను కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పరీక్షా కేంద్రాలకు తరలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రశ్నాపత్రాల రవాణా ప్రక్రియను అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు సురక్షితంగా చేరేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సంబంధిత సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద కూడా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.

# మండలంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు..

కారేపల్లి, ప్రజాదర్బార్ మార్చ్ 14సింగరేణి మండలంలో 10వ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమైన పరీక్షలు మద్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకూ కొనసాగాయి. పరీక్షలు సజావుగా సాగడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 16తో ముగుస్తాయి. పరీక్షల కోసం మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు మొత్తంగా 610 మంది హాజరవుతున్నారు. పరీక్షల నేపథ్యంలో పాఠశాల మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ మండల అధికారులతో సమీక్ష జరి పారు. పరీక్ష కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్న పత్రాలను తెరవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన నిఘా వ్యవస్థ, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రానికి సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసి వేయాలన్నారు. ప్రతి కేంద్రంలో హెల్త్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వివరించారు. దీంతోపాటు విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని రకాల సౌకర్యాలను, సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు.



# రంజాన్ పండుగ సందర్భంగా
# 5 రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలి

## తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్

పరకాల ప్రజాదర్బార్ మార్చి14: ముస్లింల అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఐదు రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలని తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్ ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో ముఖ్యమైనదని,ఈ పండుగను తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామాల్లో జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని తెలిపారు.పండుగ ప్రయాణాలకు సమయం అవసరం ఉంటుందని, ఉద్యోగ, ఉపాధి కారణాల వల్ల నగరాల్లో నివసిస్తున్న వేలాది మంది ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకోవడానికి తమ తమ స్వగ్రామాలకు వెళ్లాల్సి ఉంటుందని, కేవలం ఒక్క రోజు సెలవుతో ఇది సాధ్యం కాదని పేర్కొన్నారు.దసరా, సంక్రాంతి పండుగల సందర్భంగా సెలవులు ఇచ్చినట్లే,రంజాన్ పండుగకు ముందు రెండు రోజులు మరియు పండుగ తర్వాత రెండు రోజులు కలిపి మొత్తం ఐదు రోజుల సెలవులను అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే పేద, మధ్యతరగతి కార్మికులు మరియు ఉద్యోగులకు ఈ సెలవులు ఎంతో ఉపశమనంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని గంగా--జమున తహజీబ్ సంప్రదా యానికి అనుగుణంగా అందరికీ సమాన గౌరవం ఇవ్వడం అవసరమని, మైనార్టీల మనోభా వాలను గౌరవి స్తూ ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని సానుకూ లంగా పరిగణించి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని మొహమ్మద్ తాజొద్దీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ విజ్ఞప్తి చేశారు.



# పదోతరగతి విద్యార్థులకు ఉచితంగా పెన్నులు,పెన్సిల్‌లు
# అందజేసిన గ్రామ సర్పంచి బొమ్మెర నగేష్

సంగెం ప్రజాదర్బార్ మార్చి 14.విద్యా అనేది ఒక ఆయుధం ప్రతి బాలుడు తరగతి గదిలో చదువుకున్న చదువు ఎంతో మేలు చేస్తుంది సంగెం మండలం లోహిత గ్రామంలో శనివారం రోజు పదోతరగతి పరీక్షలు రాయడానికి వెళుతున్న విద్యార్థులకు సర్పంచి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు, పన్నులు, పెన్సిల్ లు, రబ్బర్‌లు , పరీక్ష కిట్లను అందజేశారు ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల కు ఒక గంట ముందే ఉండాలని అలాగే హాల్ టికెట్ తప్పకుండా పరీక్షల హాల్ కు జాగ్రత్తగా తీసుకుని వెళ్లాలని తెలిపారు అలాగే చదువు అనేది ఒక మంచి భవిష్యత్తు కు దారి చూపుతోంది నేను కూడా మీలో ఒకణ్ని విద్యార్థి గా ఒకసారి అవకాశం వస్తుంది మళ్లీ రాదు ఇది మీరు గ్రహించలి మీరు మంచి ఏకాగ్రత తో శ్రద్ధ తో పరీక్షలు రాసి డాక్టర్ బి ఆర్, అంబేద్కర్ లాంటి మంచి పేరు తీసుకురావాలని అన్నారు అలాగే మన గ్రామంలో వున్న ప్రభుత్వ పాఠశాలకు జిల్లా స్థాయి లో పేరు తేవాలని ,మీకు చదువు నేర్పిన గురువులకు అంటూ తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని పరీక్షలలో మంచి ఫలితాలు తేవాలని ఆయన కోరారు గ్రామ సర్పంచి బొమ్మెర నగేష్, స్కూల్ హెడ్మాస్టర్ బాబు రావు, ఉపాధ్యాయుల బృందం గ్రామ నాయకులు శీను పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్ష కేంద్రాలను
# తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. బాన్సువాడ డివిజన్ లోని బాన్సువాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బోర్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. మొదటిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. బాన్సువాడ మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో 1222 మంది విద్యార్థులకు గాను 1221 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒక విద్యార్థి గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా సిలిండర్లు వాడుకుంటే సీజ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, మార్చు 14 (ప్రజా దర్బార్):అక్రమంగా సిలిండర్లు ఏర్పాటు చేసుకుంటే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నారాయణపేట లోని హోటళ్లపై ఎన్ఫోర్స్మెంట్ డీటీతో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించి 14 గృహ ఎల్పిజి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వాటిని భద్రంగా ఉంచడానికి గురు కృప భారత్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించినట్లు ఆయన తెలిపారు. హోటల్ ఇతర వ్యాపార సముదాయాలలో అక్రమంగా సిలిండర్లను వాడుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

గోవిందరావు పేట, మార్చి 14 (ప్రజాదర్బార్): మండలంలో రంగాపూర్ గ్రామాల్లో జెజ్జరి రామక్క అనే వృద్ధ మహిళా అనారోగ్యంతో మరణించగా వారి కుటుం బాన్ని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి, వారి కుటుంబానికి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, ఆత్మ కమిటి పాలకవర్గ సభ్యులు రామచంద్రపు వెంకటేశ్వర రావు, సర్పంచ్ మోడెం సమ్మక్క, ఉపసర్పంచ్ బల్గురి శ్రీను, పాల్గొన్నారు.

## తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

దండేపల్లి, మార్చి 14(ప్రజా దర్బార్) : తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దండేపల్లి మండలం ముత్యంపేట సర్పంచ్ కుడిమెత తిరుపతి ఎన్నికయ్యారు.మేడారంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ నిర్వహించిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న సంఘ నాయకులకు,బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# లైసెన్సుడ్ సర్వేయర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వంపై పోరాడుతం

## నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రజా దర్బార్ ఫోటోగ్రాఫర్ మార్చ్ 14: ఆరు నెలలుగా సరైన విధి విధానాలు లేక లైసెన్సుడ్ సర్వేయర్ల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని,తమ సమస్యలపై అసెంబ్లీలో చర్చించి,పనికి తగిన వేతనం అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ జిల్లా లైసెన్సుడ్ సర్వేయర్ల కమిటీ తరపున నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని శనివారం రోజు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.రాష్ట్రస్థాయి లో మొత్తం 6500 అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యామని, స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లైసెన్స్ లను పొంది దాదాపు 3500 మంది అభ్యర్థులకు, మండలాలను అలాట్మెంట్ చేయడంతో,సొంత డబ్బులను పెట్టుకొని విధులకు హాజరవుతున్నామని,ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని,మండల కార్యాలయాలలో ఎటువంటి పని కల్పించడం లేదని,వేతనం కూడా చెల్లించడం లేదని,ఉన్న ఉద్యోగాలను వదులుకొని,లైసెన్స్ సర్వేయర్లుగా పనిచేస్తున్నామని,ప్రభుత్వం నుండి సరైన విధి విధానాలు లేక ఎటు పాలుపోని దుస్థితి నెలకొందని,లైసెన్సుడ్ సర్వేయర్లు వాపోయారు.ఈ సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తుందని,లైసెన్సుడ్ సర్వేయర్లకు ఎలాంటి వేతనం చెల్లించకుండా,వెట్టిచాకిరి చేయిస్తున్నారని,ఉన్నత విద్యాభ్యాసం చేసి జెఎన్టియు ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైనప్పటికీ ఇప్పటివరకు లైసెన్సుడ్ సర్వేయర్లకు సంబంధించిన విధులు,చెల్లించాల్సిన వేతనం తదితర అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించకపోవడం శోచనీయమని, అసెంబ్లీ సమావేశాలలోపు ప్రభుత్వం సర్వేయర్లపై తన వైఖరిని ప్రకటించాలని,లేనిపక్షంలో లైసెన్సుడ్ సర్వేయర్ల తరపున అసెంబ్లీలో పోరాడుతామని,ఆయన హెచ్చరించారు.

# నందిగామ గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక చొరవ



నందిగామ మార్చి 14 (ప్రజాదర్బార్):-రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రశీలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అయిదొ వార్డులో వార్డు మెంబర్ లతాశివకుమార్ గౌడ్ అధ్యక్షతన ఎండాకాలం మంచినీటి ఇబ్బంది లేకుండా చూడడం కోసం బోరు మరమ్మత్తులు చేపించి ప్రజలకు బోరు మోటారు అందుబాటులోకి తెచ్చారు.అనంతరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని, నర్సరీ నిర్వహణను అధికారులతో కలిసి పరిశీలించారు.గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక చొరవ తీసుకొని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడటం లక్ష్యంగా సాగుతమని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి, వార్డు మెంబర్లు బొమ్మగళ్ళ నరసింహులు, శివగల్ల ప్రవీణ్, వార్డు సభ్యులు రాము, గ్రామస్తులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

## విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించిన ఇన్విజిలేటర్లు-పరీక్షా కేంద్రాలను సందర్శించిన అధికారులు.



ప్రజాదర్బార్, యాచారం, మార్చి14: తెలంగాణలో పదో తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరికైనా ఇబ్బందులు తలెత్తుతే పరీక్షా కేంద్రాల వద్ద అధికారుల ఫోన్ నంబర్లు ఉంచారు. ఏదైనా సమస్య వస్తే వారి దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఎగ్జామ్ ప్రారంభమైన 5 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. యాచారం మండల పరిధిలో 15 ప్రభుత్వ పాఠశాలలు, 5 ప్రైవేటు పాఠశాలలు కలిపి మొత్తం 4 పరీక్షా కేంద్రాల్లో 823 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులను తనిఖీలు చేసి పరీక్ష కేంద్రాల్లోకి ఇన్విజిలేటర్లు అనుమతించారు. గత ఏడాది నుండి 24 పేజీల బుక్‌లెట్ విధానం అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 16 తో ఎగ్జామ్స్ ముగుస్తాయి. యాచారం మండల కేంద్రంలో పరీక్షా కేంద్రాన్ని తహసిల్దార్ అయ్యప్ప సందర్శించారు. తొలిరోజు యాచారం, గున్ గల్, నంది వనపర్తి లోని 4 పరీక్షా కేంద్రాలను సీఐ నందీశ్వర్ రెడ్డి సందర్శించారు. విద్యార్థులంతా చాలా ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాస్తున్నారని, పరీక్షా కేంద్రాల వద్ద ఎవరు కూడా విద్యార్థులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వారు తెలిపారు.

# జిల్లాలో సిలిండర్ల కొరత లేదు:జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి,మార్చి. 14(ప్రజాదర్బార్): ములుగు జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకరి పేరు మీద దిగుమతి అయిన సిలిండర్ ను ఇతరులు వాడకం చేసే చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇండ్లలో వాడకం చేసుకునే సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని కేవలం ఇండస్ట్రియల్, హోటల్లో వాడుకునే కమర్షియల్ సిలిండర్ల కు కొంత కొరత ఉందని తెలిపారు. వినియోగదారులు గతంలో 15 రోజులకోసారి గ్యాస్ బుక్ చేసుకునేవారని, ప్రస్తుత పరిస్థితిలో 45 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.



# పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి:కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, మార్చి -13:అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి.. గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువు ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడు తూ.. కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదం డ్రు లకు అవగాహన కల్పించాలని సూచిం చారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

# బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు: ఒంటేరు నరసింహారెడ్డి

## రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామ్ చందర్ రావు సమక్షంలో బిజెపిలో చేరికలు



ప్రజాదర్బార్, బాలాపూర్, మార్చ్ 14: మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్ జిల్లెలగూడ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటేరు నరసింహారెడ్డి బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ క్లస్టర్ -2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్, రాంచందర్ రావు మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ఒంటేరు నరసింహారెడ్డి కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ చేస్తున్న అలుపెరుగని పోరాటం ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని వివిధ వర్గాల ప్రజలు ఆసక్తి చూపుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం నుండి భారీ ఎత్తులో పార్టీలో చేరడం శుభ పరిణామమని రాబోయే రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ సుభాష్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, క్లస్టర్-1 అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, ఎద్ల మల్లేష్ ముదిరాజ్, బిజెపి ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, మహిళా మోర్చా నాయకురాలు రజని తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర మనోవేదనకు గురవుతున్న రిటైర్డ్ ఉద్యోగులు.

## పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి



ప్రజాదర్బార్ చింతకాని మార్చ్ 14..(ప్రతినిధి) నాగులవంచలో జరిగిన పి ఆర్ పి ఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైవీ మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని, ప్రతినెలా 700 కోట్ల రూపాయలు మంజూరు చేయటం సమస్యకు పరిష్కారం కాదని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ , జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు. తక్షణమే ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి , పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు( వైవి) మధుసూదన్ రెడ్డి , జి చంద్రశేఖర్ , నంజాల పుల్లయ్య, అంబటి శాంతయ్య, డి .శివ నారాయణ రెడ్డి ఏం. బాబురావు, తాత రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడారి వారి వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, (ప్రజాదర్బార్): చింతపల్లి మండల పరిధిలోని కే.యస్.వి గార్డెన్స్‌లో తీదేడు గ్రామానికి చెందిన కడారి ఆంజనేయులు--శివాని గార్ల వివాహ వేడుక ఘనంగా జరిగింది.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ధేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమ్మర్ల శ్రీను యాదవ్, సిమ్మర్ల శంకర్, రమావత్ మాంత్యా నాయక్, మాదగోని కృష్ణ గౌడ్, ఉడుత శంకరయ్య, వడ్లకొండ మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని తూట్లు పొడుతున్న కాంగ్రెస్ --గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్

తాండూరు మార్చ్ 14( ప్రజా దర్బార్) తెలంగాణలో రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడుస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్ అన్నారు. శనివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో రాజుగౌడ్ పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పార్టీ ఫిరాయించి.. కాంగ్రెస్ లోకి వెళ్లిన వారిపై స్పీకర్ క్లీన్ చీట్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ కండువాళ్ళు కప్పుకొనడం సిగ్గుచేటని అన్నారు. దమ్ముంటే 10 ఎమ్మెల్యేల చేత రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు. పార్టీ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, కౌన్సిలర్లు అనిల్ కుమార్, యోగానంద్, ఈర్షాద్, నాయకులు సంతోష్ గౌడ్, ఏజాజ్, ఇంతియాజ్ లు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై జిల్లా కలెక్టర్ సమీక్ష:

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి14:ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఓటరు మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ అర్బన్, మావల మండలాల బి.ఎల్.ఓలు, సూపర్ వైజర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మ్యాపింగ్ పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2002 నాటి ఓటరు జాబితా, ప్రస్తుత జాబితాను పోల్చి చూస్తూ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. 30 శాతం కంటే తక్కువ మ్యాపింగ్ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు తమ తరపున బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించి, వారికి సంబంధించిన జాబితాలను అందజేయాలని కోరారు. బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏలు సమన్వయంతో పనిచేస్తే ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పుల కోసం ఫారం-6, ఫారం-8 సమర్పించేటప్పుడు అవసరమైన 12 రకాల ధృవీకరణ పత్రాలలో ఏవైనా సమర్పించవచ్చని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆధార్ కార్డును గుర్తింపు కార్డుగా పరిగణిస్తున్నామని వివరించారు. ఇంటింటి సర్వే సమయంలో ఇంట్లో ఎవరు లేని పక్షంలో బి.ఎల్.ఓలు కనీసం మూడుసార్లు ఆ ఇంటిని సందర్శించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఆదిలాబాదు పట్టణం, గ్రామీణ, మావల మండలాల తహశీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, వేణు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలు, సూపర్ వైజర్లు, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కల్ని జాగ్రత్తగా పెంచాలి



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: నర్సరీలో మొక్కల్ని జాగ్రత్తగా పెంచాలని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ 2వ వార్డు పరిధిలోని ప్రజాపాలన పట్టణ ప్రణాళిక లో భాగంగా శ్లోక స్కూల్ సమీపంలో గల మున్సిపాలిటీ నర్సరీని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి మున్సిపల్ సిబ్బంది ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ నెల నుంచి ఇంటింటికి మున్సిపాలిటీ ద్వారా పూలు, పండ్ల మొక్కలు సరఫరా చేస్తామని అన్నారు. ప్రజలు మొక్కలను తమ ఇంటి ఆవరణలో పెంచుకోవాలని, ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని ఆమె అన్నారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం ఒక లక్ష 81 వేల మొక్కలు పెంచుతున్నామని, ఇంకా తొమ్మిది నర్సరీ లలో మూడు లక్షల వరకు మొక్కలను పెంచుతామని తెలిపారు. జూన్ నెలలో ప్రారంభమయ్యే వర్షాకాలంలో ఈ మొక్కలను ప్రజలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, స్థానిక కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్,శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టిపివో సోమయ్య,ఏఈ రాజిరెడ్డి, శివప్రసాద్,వసీమ్,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సైనికులుగా మారాలి



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛత సైనికులుగా మారాలని 43వ వార్డు కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రాణి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 43వ వార్డుల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డులో వారు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందించాలని అన్నారు. తడిచెత్తను కంపోస్టు ఎరువుగా రీసైక్లింగ్ చేయడానికి కూరగాయల వ్యర్థా లను డబ్బాల్లో ఉంచి పారిశుధ్య వాహనాలకు అందించాలని కోరారు. చెత్తను డ్రైనేజీ మోరీ బహిరంగ ప్రదేశాలలో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి యశోద, వార్డు ఆఫీసర్ రవితేజ, జవాన్ శ్రీనివాస్, మిన్నయ్య, మున్సిపాలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతాంగాన్ని నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!

## రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రైతు భరోసా నిధులు విడుదల చేయాలి..!!

### బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్



హుస్నాబాద్ మార్చి 14 ప్రజాదర్బార్:రాష్ట్ర రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రైతుల పట్ల కపట ప్రేమ చూపడంలో, నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమవుతుందని గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రైతు భరోసానిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మునిసిపల్ ఎన్నికలు ముగిసిన తెల్లరే రైతు భరోసా నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఇలా ఎన్ని రోజులు రైతులను మోసం చేసి పబ్బం గడుపుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఎప్పటికప్పుడు రైతుబంధు కాని ఎరువులు, రైతుకు సంబంధించిన విత్తనాలు సకాలంలో అందేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని రైతులు రోడ్లపై చెప్పులు లైన్ లో వేసి నిలబడవలసిన పరిస్థితి రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏ మాత్రం రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు

ముత్తారం,మార్చ్14(ప్రజాదర్బార్) ముత్తారం మండలంలోని లక్కారం కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవశీ వేడుకలు నిర్వహించారు.శనివారం రోజున గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని బ్రహ్మోత్సవ కార్యక్రమం లో భాగంగా శాంతి కళ్యాణం హోమం నిర్వహించారు.శ్రీనివాస చారి పూజారి భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం అన్న భోజన కార్యక్రమం నిర్వయించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారుముత్తారం మాజీ సింగల్ చైర్మన్ గుజ్జుల రాజు రెడ్డి,ఉప సర్పంచ్ రాజూకుమార్, మాదాసి రమేష్ సారయ్య,మధునయ్య, రాజబాబు,రవి, బుచ్చయ్య,కొమురయ్యా,గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.



# ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ల సరఫరా లో సమస్యలు తలెత్తకూడదు.

## ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

మెదక్ ప్రతినిధి, మార్చి 14:( ప్రజా దర్బార్ ) జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యలు తలెత్తకుండా వినియోగదారులకు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం కోసం జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఈ కమిటీలో ఎస్పీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రాంతీయ మేనేజర్లు, ఆర్‌టీఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖల జిల్లా సంక్షేమ అధికారులు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల సంగం ప్రతినిధి సభ్యులుగా ఉంటారని, జిల్లా పౌర సరఫరాల అధికారి కన్వీనర్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో నిల్వల స్థితిని రోజువారీగా పరిశీలించడం, నిల్వ కేంద్రాలు మరియు పంపిణీ కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయడం వంటి చర్యలను కమిటీ పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. అలాగే సిలిండర్ల నిల్వచేయడం, దారి మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్ మరియు గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగించడం వంటి చర్యలను నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం



చేశారు. జిల్లాలోవినియోగదారులకు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా కమిటీ తరచుగా సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# శంషాబాద్ ఎయిర్పోర్టులో భారీగా డ్రోన్ కెమెరాలు సీజ్




(ప్రజాదర్బార్ /హైదరాబాద్) శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కస్టమ్స్ అధికారులు శనివారం భారీ గా డ్రోన్ కెమెరాలు సీజ్ చేశారు. సుమారు 50 లక్షల విలువైన 70 డ్రోన్లను సీజ్ చేశారు. సింగపూర్ నుంచి వచ్చిన ముగ్గురిని అరెస్టు చేశారు. పోలీసులు ఆ ముగ్గురిని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

# ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్

నిర్మల్, మార్చి 14(ప్రజాదర్బార్, ప్రతినిధి)పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు.శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనందున పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు పరీక్షా గదులను తిరుగుతూ పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అని చూశారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, లైటింగ్, త్రాగునీరు, తదితర మౌళిక సౌకర్యాలు కల్పించారో లేదో పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో కేటాయించిన విద్యార్థుల సంఖ్య, హాజరైన విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, తదితర అంశాలను వారిని అడిగి



తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాసేలా పటిష్ట ఏర్పాట్లు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా పరీక్షల ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నాయని, అన్ని పరీక్షలను పకడ్బందీగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ పరీక్ష కేంద్రం తనిఖీలో డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా అనాథ పిల్లలకు బట్టలు, రగ్గులు,పండ్ల పంపిణీ



హత్నూర, మార్చి 14 (ప్రజాదర్బార్):ంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామంలోని మదర్సాలో రంజాన్ ఉపవాసాల సందర్భంగా పేద మరియు అనాథ పిల్లలకు రగ్గులు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని చార్మినార్ ఎక్స్ప్రెస్ ఈవీ9 న్యూస్ ఛానల్ స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసంలో పేదలకు సహాయం చేయడం ఎంతో పుణ్యకార్యమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్నవారు అవసరమైన వారికి సహాయం చేస్తే సమాజంలో ఐక్యత మరింత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ ప్రొటాక్షన్ లీగల్ సర్వీస్ సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, పద్మశాలి రవీందర్, శివకుమార్ మరియు మదర్సా మౌల్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

చౌటుప్పల్ మార్చ్ 14 (ప్రజా దర్బార్ )చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం రోజున శ్రీ అలివేలు మంగ పద్మావతి  సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. శనివారం రోజున బ్రహ్మోత్సవాలలో భాగంగా 14-3-26 శనివారం ఉదయం 5-00 లకు సుప్రభాతం, 8-00 లకు గణపతి పూజ, 8-30 ని లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం మరియు సహస్రనామ పుష్పార్చన ఉదయం 9-30 ని లకు ధ్వజారోవాణం మరియు హోమాము. మధ్యాహ్నాం 1-00 గంటకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ళా మచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలక రాజునాగరాజు, (మల్లేష్ )సహాయ కార్యదర్శి ఉప్మాగుల శ్రీనివాస్, ప్రచార



కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,సంస్కృతిక కార్యదర్శులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శ్రీశైలం,ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్క జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు,ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్తా,గుజ్జల  సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం

గోవిందరావుపేట,మార్చి(ప్రజాదర్బార్): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీవో మమత అధ్యక్షతన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మమత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ములుగు  ఆదేశముల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ కార్యాచరణ అమలు కొరకై సమస్త మండల స్థాయి సంబంధిత అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రణాళికలు మూడు ప్రతులతో హాజరైనారు. సర్పంచులకు కూడా ప్రతులను ఇచ్చిన అనంతరం సంబంధిత  ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము సంబంధిత 24 శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించబడిన వాటిని విజయవంతము చేయుటకు గాను  సర్పంచ్ ల తో సమన్వయము చేసుకోవాలని తెలిపినారు. అన్ని శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించబడిన ప్రకారము ఈ 99 రోజులలో విజయవంతము చేయాలన్నారు జిల్లాలోనే మన మండలంను ఆదర్శ మండలం గా రూపొందించాలన్నారు ఈ కార్యక్రమం చివరలో అన్ని గ్రామ పంచా



# కాలుష్యపు కోరలు చాచిన క్రషర్ తార్ ప్లాంట్

## - ప్లాంట్ ద్వారా వెలువడే దుమ్ము ధూళితో శ్వాసకోశ, చర్మవ్యాధుల బారిన ప్రజలు
## - పంట దిగుబడి రాక రైతుల ఆందోళన - పట్టించుకోని అధికారులు



నాగారం ప్రజాదర్బార్: (మార్చి 14)సూర్యాపేట జిల్లా నాగారం మండలం పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో ఎన్ హెచ్ 365 బి పక్కన హెచ్పి పెట్రోల్ బంక్ కు ఆనుకొని ఉన్న యుబిఎస్ ఇన్ఫ్రా క్రషర్,తార్ ప్లాంట్ కాలుష్యంతో కోరలు చాచి ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పును తలపెడుతుంది. జాతీయ రహదారుల నిర్మాణం కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ద్వారా విపరీతమైన దుమ్ము ధూళి పొగ వెదజల్లడంతో ప్రజలు ఊపిరితిత్తుల సమస్యలు, ఉబ్బసం, శ్వాసకోస సంబంధిత సమస్యలు,చర్మవ్యాధులతో సతమతమవుతూ అనారోగ్యానికి గురవుతున్నారు. నేషనల్ హైవే కి ఆనుకొని ఉండడంతో ఆ రహదారి గుండా ప్రయాణం చేసే వాహనదారులు ప్రయాణికులు దుమ్ము దూళితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో మూలమలుపు ఉండడంతో అక్కడ ఎలాంటి ఐమాక్స్ లైట్స్ లేకపోవడంతో దట్టమైన పొగ వెదజల్లడంతో చీకటైతే రోడ్డు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి.దాంతో వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాల భయం నెలకొంది. గతంలో ఇలాంటి సంఘటన జరిగి ఒక వ్యక్తి మృతి చెందినప్పటికీ ప్లాంట్ యజమాన్యం తమకేమీ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తూ రక్షణ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా పంట పొలాలపై దుమ్ము ధూళి పేరుకుపోవడంతో దిగుబడి రాక ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు పంటకు పెట్టిన పెట్టుబడి సైతం రాక అప్పుల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. పర్యావరణ నిబంధనలు పట్టించుకోకుండా ప్లాంట్ ను నడుపుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంకర తార్ రవాణా చేసే భారీ టిప్పర్ల వలన రోడ్లు దెబ్బతింటున్నాయని తక్షణమే కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు,జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి క్రషర్ తార్ ప్లాంటును ఇక్కడి నుంచి తొలగించి జనావాసాలు లేని ప్రాంతాలకు తరలించాలని తద్వారా ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# మన్ననూర్లో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావాతు సంతోష్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 14 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో 10651 మంది విద్యార్థులకుగాను 10630మంది పరీక్షలు రాశారు. 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, తొలిరోజు తెలుగు పరీక్షకు 98.80% హాజరు శాతం నమోదయిందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఇదివరకు పరీక్షల్లో తప్పిన ప్రైవేట్ విద్యార్థులు 5 మందికి గాను, నలుగురు విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలం మన్ననూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. తాగునీరు, వైద్యశిబిరాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. పరీక్షా కేంద్రంలో 208 విద్యార్థులకు గాను 207 మంది హాజరయ్యారని ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని సి ఎస్, కలెక్టర్కు తెలిపారు. విద్యార్థి నేటి తొలి పరీక్షకు గైర్హాజర్ గల కారణాలను తెలుసుకోవాలని, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్షలకు గైర్హాజర్ కాకుండా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి ఎస్, డిఓ లను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను అధికారులు తొలిరోజు తనిఖీలు చేసినట్లు డీఈవో తెలిపారు. డీఈవో రమేష్ కుమార్ పాలెం, నాగర్ కర్నూల్ లో రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష ప్రక్రియ ను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 34 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఇఓ తెలిపారు. తొలి రోజు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.



# అంగన్వాడి సెంటర్ కి తాళం

మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 14 :-మహుబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చింతలగడ్డ తండా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి టీచర్, హెల్పర్ వీధులకు అటెండ్ కాకుండానే అటెండ్ అయినట్టుగా హాజరు చేసుకున్నారు. ఈ విషయంపై సూపర్వైజర్ కవిత ను వివరణ అడగగా గత 4 రోజుల నుండి సెలవు పెట్టారంటూ చెప్పారు. కానీ అంగన్వాడి సెంటర్ ను తెరవకుండానే, సెలవు పెట్టారంటూనే వీధులకు హాజరైనట్టు అటెండెన్స్ ఎలా వేసుకుంటారు అని సూపర్వైజర్ ని అడగగా ఎలాంటి సమాధానం చెప్పలేదు. సీడీపీఓ ఎల్లమ్మను వివరణ కోరగా అంతా సూపర్వైజర్ ఆధీనంలో ఉంటుందని నాకేమీ తెలియదని సమాధానం ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో కనీసం అంగన్వాడీలను తెరవడం లేదని, అక్కడ గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మరోవైపు అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే గుడ్లు కూడా వాసన వస్తుందని, ఎవరికి చెప్పాలో తెలియక ఆ గుడ్లను బయటపడేస్తున్నామన్నారు. ఇప్పటికైనా అంగన్వాడి సెంటర్ల నిర్వహణ సక్రమంగా జరిగేటట్టు చూడాలని, నాణ్యమైన గుడ్లను అందజేయాలని కోరారు.



# ప్రశాంతంగా ముగిసిన ఫస్ట్ లాంగ్వేజ్( తెలుగు) పదో తరగతి పరీక్ష:జిల్లా విద్యాశాఖ అధికారి విజయ

మెదక్ ప్రతినిధి,మార్చి 14: ( ప్రజా దర్బార్ ) మెదక్ జిల్లా హవేలీ హవేలి ఘనపూర్ మండలం లోనిమహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలపై జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెగ్యులర్ 11,239 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 11,220 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారని 19 మంది విద్యార్థులు గై హాజరు. అయ్యారని తెలిపారు. 99.83% గా నమోదు అయిందన్నారు. అలాగే గతంలో పదవ తరగతిలో సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు 14 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 09 మంది మాత్రమే హాజరయ్యారని 05 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. 64.28 % గా నమోదయింధని అన్నారు. జిల్లాలో 03 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ తెలిపారు.



# ఎల్పిజి సిలిండర్లు దాచివేత బ్లాక్ మార్కెట్ కు పాల్పడితే కఠిన చర్యలు.:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 14. ఎల్‌పీజీ సిలిండర్లు దాచివేత, బ్లాక్ మార్కెటింగ్, గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య వినియోగించడం వంటి అక్రమాలపై కఠిన నిఘా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా అందుబాటును నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు మరియు జిల్లా అధికారులు సమన్వయం చేస్తూ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా గ్యాస్ సరఫరా కొనసాగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ వినియోగ వినియోగదారులతో పాటు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్లు ప్రాధాన్యతతో సరఫరా చేయబడుతున్నట్లు తెలిపారు. గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ గ్యాస్ గోదాములు, నిల్వ కేంద్రాలను సమీక్షిస్తూ సరిపడా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వినియోగ దారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ సరఫరా నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. గ్యాస్ గోదాములు మరియు పంపిణీ కేంద్రాలను నిరంతరం తనిఖీ చేసేందుకు డీటీ, ఆర్ఐ, ఎస్ఐలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్రమాలను గుర్తించి చట్టపరమైన చర్యలు కోవాలని తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం సివిల్ సప్లైస్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో 6 కేసులు నమోదు చేసి, 13 గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం, 1955 సెక్షన్ 6ఏ మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై ప్రజలకు సరైన సమాచారం జిల్లా యంత్రాంగం ద్వారా పంపే సమాచారం మాత్రమే ప్రజలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రజలకు



విజ్ఞప్తి చేశారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికను రాష్ట్ర స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీకి పంపుతున్నామని తెలిపారు. జిల్లాలో ఎల్‌పీజీ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు జిల్లా అధికారులు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎస్పి పోలీస్, రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా, వైద్య, విద్యా, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిని కలిసి సత్కారించిన యువజన కాంగ్రెస్ నాయకులు క్రాంతి



వరంగల్ ప్రజాదర్బార్ మార్చి14: రెవెన్యూ, గృహనిర్మాణ ఉసమాచార శాఖ మంత్రివర్యులు, వరంగల్ ఇంచార్జి మంత్రివర్యులు ఉ జిడబ్ల్యూఎంసి ఎన్నికల ఇంచార్జి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన స్వగృహంలో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఈసంపల్లి క్రాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకనీ శాలువాతో ఘనంగా సత్కరించారు. మార్చి 1వ,తేదీన వెలుగుమట్ల బాధితులతో మాట్లాడి 15 రోజుల్లో ప్రజలకు సరైన న్యాయం చేస్తానని ధైర్యాన్ని ఇచ్చిన రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ముందుగానే 11వ, తేదీన అంటే పది రోజుల్లో నిజమైన లబ్దిదారులను గుర్తించి, 311 మందికి ఇండ్ల స్థలం ఇండ్లు, 101 మందికి ఇందిరమ్మ ఇండ్లు వెలుగుమట్ల భూధాన్ నిర్వాసితులకు ఇండ్ల పట్టాలు అందజేసిన సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలు సమిపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగకుండా అతి త్వరలో నిర్ణయం తీసుకున్నారని ప్రజలకు మంత్రి సత్వర న్యాయం చేశారని ఈ సందర్భంగా ఈసంపల్లి కుమార్ వెల్లడించారు.

# రహదారి ఆక్రమణలు తొలగించాలి

## - కురుమ సంఘం నాయకుల వినతి

జిన్నారం(గుమ్మడిదల), మార్చి 14(ప్రజాదర్బార్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో తాత ముత్తాతల కాలం నుంచి పశువులను మేపుకు తీసుకెళ్లేందుకు ఉపయోగిస్తున్న రహదారిని అక్రమంగా ఆక్రమించి మూసివేసిన ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని కురుమ సంఘం సభ్యులు శనివారం అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ లకు వినతిపత్రం సమర్పించారు.గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 678, నుండి 684, 694నుండి 699 లలో ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించినట్లు కురుమ సంఘం సభ్యులు ఆరోపించారు. ఈ భూమిని ఆక్రమించడంతో పాటు గ్రామ ప్రజలు మరియు పాడి రైతులు ఉపయోగించే రహదారిని కంచె వేసి మూసివేసినట్లు తెలిపారు.దీంతో గ్రామ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పాడి రైతులు తమ పశువులను మేతకు తీసుకెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా ఆ భూమి వెనుక భాగంలో ఉన్న రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం ఈ భూమి కోట్ల రూపాయల విలువ కలిగిన ఆస్తిగా మారడంతో అక్రమ ఆక్రమణలు కొనసాగితే ప్రజలకు, ప్రభుత్వానికి నష్టం కలిగే ప్రమాదం ఉందని కురుమ సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, సంఘం అధ్యక్షుడు సప్పటి భాస్కర్, నాయకులు కల్వగురి మల్లేష్, సంఘం మల్లేష్, పాదాల ప్రసాద్, మాద నర్సింలు, కొత్త సుధాకర్, మాద యాదగిరి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, రైతు సంఘం నాయకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫణిగిరి గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి

నాగారం ప్రజాధర్బార్: (మార్చి 14 ) గ్రామ అభివృద్దే ధ్యేయంగా మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ముందుకు సాగుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఉన్నారు. అందులో భాగంగా గ్రామపంచాయతీ వెనుక ఉన్నటువంటి స్థలాన్ని గ్రామ అవసరాలకు తగినట్టు దీర్ఘకాలిక లక్ష్యంగా అభివృద్ధి చేయ తలపెట్టినారు. అందులో భాగంగా ఆ ప్రాంత అభివృద్ధి విషయమై తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు విన్నవించగా ఎమ్మెల్యే ఆదేశానుసారం జిల్లా విద్యుత్ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ 25 హెచ్పీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడానికి అనుమతించారు. దీంతో జిల్లా అధికారులు ట్రాన్స్ఫార్మర్, సంబంధిత కరెంటు పోల్లు మంజూరు చేయడంతో శనివారం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. దీంతో కరెంటు కష్టాలు,లోవోల్టేజ్ సమస్యలు తీరనున్నాయి. ఈ విధంగా ఫణిగిరి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరిని ప్రజలు అభినందిస్తున్నారు.

# దాసిరెడ్డిగూడెం రోడ్డు వెంట వేస్తున్న చెత్తను తొలగించాలి

యాదాద్రి(మార్చి 14)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్:మండల పరిధిలోనిదాసిరెడ్డిగూడెం రోడ్డు వెంట వలిగొండ ఒకటో వార్డు చివర్లో వేస్తున్న చెత్తను వెంటనే తొలగించాలని చెత్తను వేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.దాసిరెడ్డిగూడెం రోడ్డులో వేస్తున్న చెత్త వల్ల డంపింగ్ యార్డ్ గా మారిన ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ ఒకటో వార్డు చివర్లో సాయి నగర్ కాలనీ నుండి దాసిరెడ్డిగూడెం వెళ్లే మెయిన్ రోడ్డు వెంట చెత్తను వేయడం వల్ల కోతులు కుక్కలు ఆ ప్రాంతంలో సంచరిస్తూ అటువైపు దాసిరెడ్డిగూడెం,రెడ్లరేపాక,కంచనపెల్లి గ్రామాలకు వెళ్లే ప్రయాణికులను ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మరోవైపు దుర్గంధమైన వాసనతో వారు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెత్తను తొలగించి చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు సిపిఎం దాసిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి,పాలోజు శంకరాచారి,దాసిరెడ్డి గూడెం గ్రామస్తులు అప్పిడి వెంకట్ రెడ్డి,అనిల్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ చెరుకు శ్రీరాములు ఆశయాలు కొనసాగిస్తాం



నాగారం ప్రజాదర్బార్: (మార్చి 14 ) సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యానాల చంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు చెరుకు శ్రీరాములు ప్రథమ వర్ధంతి కార్యక్రమం రైతు కూలీ సంఘం నాయకులు సంపేట కాశయ్య అధ్యక్షతన నాగారం మండలం డి కొత్తపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థూపం ఆవిష్కరించి ఎర్రజెండా ఎగురవేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందరి డేవిడ్ కుమార్ స్థూపావిష్కరణ చేయగా,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాయి కృష్ణ కామ్రేడ్ చెరుకు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేయగా డీకొత్తపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు యానాల సుధాకర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డేవిడ్ కుమార్ మాట్లాడుతూ తన చివరి శ్వాస వరకు ఎర్రజెండాను ఎత్తుకొని ప్రజల కోసం పనిచేసిన కామ్రేడ్ చెరుకు శ్రీరాములు ఆశయాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. యానాల చంద్రా రెడ్డి ప్రధాన అనుచరుడిగా పనిచేస్తూ అనేక కేసులను నిర్బంధాలను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. గ్రామంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సారా ఉద్యమంలో చెరుకు శ్రీరాములు క్రియాశీలకంగా పాల్గొన్నారని ఆయన తెలిపారు. అమరవీరుల ఆశయ సాధన కోసం దోపిడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి జిల్లా కార్యదర్శి జనార్దన్, నల్లగొండ జిల్లా కార్యదర్శి సాగర్ బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల శ్రీనివాస్, జనశక్తి పార్టీ నాయకులు పలస యాదగిరి పిడిఎస్యు రాష్ట్ర నాయకులు కిరణ్, రైతు కూలీ సంఘం నాయకులు బొడ్డు శంకర్ మాజీ సర్పంచు సంపేట కృష్ణమూర్తి డీకొత్తపల్లి సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్ ప్రజాసంఘాల నాయకులు గజ్జి రవి, పుట్టా సత్తయ్య భయం లింగయ్య నాతి ఉప్పలయ్య దిగు వీరాచారి గాడిదల శ్రీనివాస్ గణేష్ చింతలచెరువు నాగరాజు కడారి సైదులు కాసం వీరయ్య కొత్తపల్లి ఎల్లయ్య పల్లెర్ల సోమయ్య భాస్కర్ విక్రమ్ తుక్కాను లింగారెడ్డి పడిశాల సంజీవ కుశ బోయిన రమేష్ ఎలమ కంటి రమేష్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ లో శంకుస్థాపన



అశ్వాపురం, ప్రజాదర్బార్, మార్చి14. మండల పరిధిలోని బండ్లసర్వయ్య గుంపు లోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ మోడల్ స్కూల్ లో ఐటిడిఎ సహకారంతో నలభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. మరియు ఇరవైఐదువేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మినీ ఆర్ ఓ ప్లాంట్ను కూడా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు, ఈఈ మధుకర్, ఐటిడిఎ ఏఈ ప్రసాద్, వి మధు, జిపిఓ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,మాజీ ఎంపీపీ ఊస అనిల్, తుమ్మలచెరువు సర్పంచ్ ఎట్టి నరేష్, మనబోతులగూడెం సర్పంచ్ పోడియం పవన్, నాయకులు చాప ముత్తయ్య, లంక మల్లారావు, వేముల విజయ్, కోలా శశికాంత్, తోట విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి14: జిల్లాలో గృహ అవసరాలతో పాటు విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జీ. సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, చమురు కంపెనీల సేల్స్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రతిరోజూ బుకింగ్, సరఫరా వివరాలపై నివేదిక సమర్పించాలని డీలర్లను ఆదేశించారు. ముఖ్యంగా ఆసుపత్రులు, వసతి గృహాలు, అనాథ శరణాలయాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిరంతరాయంగా గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టేందుకు పౌర సరఫరాల అధికారులు, డి.టి.లు, ఎస్.ఐ.లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సకాలంలో డెలివరీ అందాలని, డెలివరీ బాయ్స్ సిలిండర్లను దారి మళ్లించకుండా డీలర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే, సిలిండర్లలో గ్యాస్ తూకం కచ్చితంగా ఉండాలని, తూనికల కొలతల శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు చమురు కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించి స్టాక్ గ్యాస్ సిలిండర్ల నిల్వలు, ఆన్లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సురేందర్, అటవీశాఖ అధికారులు ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు లారీ ఢీకొని పలువురికి గాయాలు

ప్రజా దర్బార్ /తిరుమలగిరి మార్చి 14 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు లారీ ఎదురెదురుగా ఢీకొని రెండు వాహనాలు ధ్వంసమైనాయి. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు తీవ్ర గాయాలకు గురయ్యారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెలిశాల గ్రామ సమీపానికి చేరుకున్న సమయంలో తిరుమలగిరి నుండి తొర్రూర్ వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వచ్చిన బస్సును ఢీకొట్టింది. ఢీ కొట్టిన ప్రభావంతో రెండు వాహనాల ముందు భాగం ముఖ్యంగా డ్రైవర్ వైపు పూర్తిగా దెబ్బతిన్నాయి ప్రమాదం సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా గాయాలతో కేకలు వేయడంతో అక్కడి ప్రాంతంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో తిరుమలగిరి పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్ సహాయంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కొంతమంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం,ప్రమాదానికి లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం,వేగంగా రావడం కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



## జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి14(ప్రజాదర్బార్) వికారాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు. గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లామరియు మండలం వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తులపై న చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని , బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 7 ( నిత్యావసర వస్తువుల పరిరక్షణ )చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# నూతన ఆలయంలో ఘనంగా నల్ల పోచమ్మ తల్లి కళ్యాణం

## - కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి



జిన్నారం(గుమ్మడిదల), మార్చి 14 (ప్రజాదర్బార్): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో నూతనంగా నిర్మించిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో శనివారం నల్ల పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుమ్మడిదల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యతతో ఆలయ నిర్మాణం పూర్తి కావడం ఆనందదాయకమని తెలిపారు. గ్రామాల్లో దేవాలయాలు ఆధ్యాత్మికతతో పాటు ప్రజల ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించండి



మెదక్ (ప్రతినిధి, మార్చి 14:( ప్రజా దర్బార్) గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డికి వినతి పత్రం అందజేసిన చిన్న ఘనాపూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి. శనివారం నాడు చిన్న ఘనపూర్ గ్రామ అభివృద్ధి కోసం కొల్చారంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీ ఆవుల రాజిరెడ్డి నీ హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసిచిన్న ఘనపూర్ అభివృద్ధికి మురికి కాలువలు. సీసీ రోడ్లు. విద్యుత్ స్తంభాలు నిర్మాణానికి నిధుల మంజూరు ఇప్పించలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి రాజిరెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా మీ గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్ లక్ష్మీపతి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నాగులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజబైన అశోక్, వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రక్షణకై సీసీ కెమెరాలు ఏర్పాటు

# రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

## ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి14(ప్రజాదర్బార్) రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ కట్టుబడి ఉందని చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శనివారం వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ...రైతుల కోసం తాము అహర్నిశలు పని చేస్తామని అన్నారు. వివిధ ప్రదేశాల నుండి వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు రైతులు తాము పండించిన ధాన్యన్ని అమ్ముకునేందుకు వస్తున్న సందర్భంలో నిల్వ ఉంచిన ధాన్యానికి రక్షణగా నిఘానిడాలో ఉండేందుకు వీలుగా దాదాపు 40 సీసీ కెమెరాలు త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు . గ్రేన్ మార్చేంట్ కమిషన్ ఏజెంట్ ల విజ్ఞప్తి మేరకు రైతుల సౌకర్యర్థం సీసీ కెమెరాల ఏర్పాటు చేసుందుకు మార్కెట్ యార్డ్లో స్థలాలని పరిశీలించినట్లు ఏ ఎం సి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి సెక్రటరీ ఫాసియొద్దీన్, గ్రేన్ మార్చేంట్ కమిషన్ ఏజెంట్ అధ్యక్షులు, కౌన్సిలర్, చిగుళ్లపల్లి. రమేష్ కుమార్ ,ఏ ఎం సి సిబ్బంది సాయి కుమార్, రాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం 9వ రోజు బూత్పూర్ మునిసిపాలిటీలో మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాల కోసం చేసిన ఏర్పాటులను సమీక్షించేందుకు నర్సరీలను సందర్శించారు. వాణిజ్య ప్రాంతాలలో పారిశుధ్యం మెరుగుపరచడం నీటి నిల్వలు ఏర్పడకుండా నివారించేందుకు గుంతలు పూడ్చారు. మురికి కాలువలను శుభ్రపరచారు. రోడ్లను ఉడ్చి శుభ్రపరిచారు. మునిసిపాలిటీ పరిధిలో తాగునీరు సురక్షితంగా సరఫరా చేయడానికి ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను శుభ్రపరిచారు.



# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



(ప్రజాదర్బార్/ మహబూబునగర్) స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదులలో సరైన వెలుతురు తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడ ఎలాంటి చిన్న పొరపాట్లకి అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసిన అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మొట్టమొదట వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రశ్నాపత్రం డిస్ట్రిబ్యూషన్ తనిఖీ చేసి సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట డిఇఓ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



# అసైన్డ్ భూముల్లో అక్రమ భవనాలు

# 192 ఎకరాల అసైన్డ్ భూమికి ఎసరు



## చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న జిల్లా రెవెన్యూ యంత్రాంగం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి14(ప్రజాదర్బార్) ఆ భూమి విలువ రూ. కోట్లలో ఉంటుంది.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఆ భూములను పేదలకు పంచింది.కానీ నేడు ఆ భూములు పేదల నుంచి పెద్దల చేతిలోకి జారుకుంది.ఆ భూములను లాగేసుకునేందుకు గతంలోనే స్కెచ్ వేసి పేద రైతులకు నయనో బయనో ఇచ్చి తీసుకోగా,కొందరు రైతులు భూములు ఇవ్వకుంటే దౌర్జన్యం లాక్కున్నారు. జిల్లాలో ప్రభుత్వ భూముల కబ్జాలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయి. జిల్లా పరిధి నుంచి రీజినల్ రింగ్ రోడ్ వెళ్తుండడంతో పాటు వికారాబాద్ మండలం అలాగే మున్సిపల్ తదితర ప్రాంతాలు హెచ్ఎండీఏ పరిధిలోకి వెళ్లా యి. దాంతో ఈ ప్రాంతంలోని భూములకు రేట్లు అంతంతకు పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వికారాబాద్ మండలంలోని సిద్ధులూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సిద్దలూరు పాయగాలోని సర్వే నెంబర్ 176లో గల 192 ఎకరాల అసైన్ భూమిపై కొందరు రాష్ట్రస్థాయి బడా నేతల కన్ను పడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆ సర్వే నెంబర్ లోని 192 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జాకు భారీ స్కెచ్ వేసినట్లు స్పష్టమవుతుంది. సర్వే నెంబర్ 176లో 222.20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. ఇది అక్కడ నివసించే నిరుపేద భూమిలేని స్థానిక దళిత, గిరిజన రైతులకు సాగు లేదా నివాసం కోసం 192.13 ఎకరాల భూమిని అసైన్ చేయగా, అందులో నుంచి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందే నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పదవి విరమణ పొందిన 10 మంది సైనికులకు దాదాపు 36 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. దీంతో పాటు సర్వే నెంబర్ 90లో 20 ఎకరాల భూమిని పట్టా చేయడం జరిగింది. ఇక్కడ వరకు బాగానే ఉన్నా ఆ త ర్వాత ఆర్మీ వ్యక్తులు తమ భూములను వేరే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించారు. ఆర్మీ వాళ్ల వద్ద నుంచి కొన్న భూములతో పాటు పక్కనే ఉన్న మిగతా దాదాపు 147 ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం కబ్జా చేయాలని భారీ స్కెచ్ వేశార నే ఆరోపణలు ఉన్నాయి.అక్కడ పెద్ద పెద్ద నిర్మాణాలు చెప్పటి అక్కడ ద్రాక్ష తోటలు పెట్టారు.అనుమతులు లేకుండా ఇవ్వని చేసిన ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోలేదు.

– అసైన్డ్ భూముల పై పెద్దల హస్తం

గతంలో ఈ భూమి అంతా రైతుల సాగు భూమిగా ఉండేది.రాను రానూ మొత్తం రియల్టర్లు మొత్తం కబ్జాకు దిగారు.

అసైన్డ్ భూమిని కబ్జా చేయడంలో భాగంగా గత 5, 6 సంవత్సరాల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులు కొందరు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులను కొనుగోలు చేసి సర్వే నెంబర్ 176 భూవి ు చుట్టూ కంచె వేసి కబ్జాలోకి వెళ్లారని తెలిసింది. అక్కడ పంటలు పండిస్తున్న కొందరు రైతులకు నామమా త్రంగా డబ్బులు ఇచ్చి 99 సంవత్సరాల లీజు కింద అగ్రిమెంట్ రాసుకున్నట్లు కొందరు బాధిత రైతుల వారసులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన తర్వాత భూముల రేట్లు ఒక్కసారిగా పెరగడం తో లీజు పేరుతో రియల్ వ్యాపారులకు భూములు కట్టబెట్టిన రైతుల వారసులు తమ భూములు తమకు ఇవ్వాలి అంటూ కబ్జాలోకి వెళ్లే ప్రయత్నా లు చేశారు. దాంతో అనేకసార్లు గొడవలు జరగడం పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.కానీ ఏ రైతుకు కూడా న్యాయం జరగలేదు.స్థానిక నాయకుల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ఇందులో హస్తం ఉండటంతో అందరిని మేనేజ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నారు. రియల్ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడ తగ్గకుండా తమ పని తాము చేసుకుంటూ ముందు కు వెళ్తున్నారని తెలిసింది. ఇంత జరుగుతున్న వికా రాబాద్ మండలం, జిల్లా ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరి స్తున్నారని బాధిత రైతుల వారసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తమ సమస్యను ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

–భారీ ఎత్తున్న అక్రమ నిర్మాణాలు

ఓ హోటల్స్ అండ్ రిసార్ట్స్ పేరుతో 2024 డిసెంబర్ 19న 5 ఎకరాల భూమిని నాన్ అగ్రికల్చర్ కింద కన్వర్ట్ చేయడం జరిగింది. ప్రస్తుతం హె చ్ఎండీఏ పరిధిలో ఉన్న ఈ భూమిలో ప్రభుత్వ సంబంధిత శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లే కుండా పెద్ద స్థాయిలో అక్రమ కట్టడం ఏర్పాటు చేశారని తెలిసింది. అనుమతులకు దరఖాస్తు పెట్టు కున్నప్పటికీ సదురు నిర్మాణా ప్రాంతానికి వెళ్లడాని కి రోడ్డు మార్గం లేదు అంటూ అనుమతులు రద్దు చేయడం జరిగింది. అయినా నిర్మాణ పనులు మాత్రం ఆగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాకు చెందిన గ్రామ పంచాయతీ శాఖ అధికారులు ఇది హెచ్ఎండీఏ పరిధిలో ఉంది. తమకు ఎలాంటి సంబంధం లేదు అనేలా సైలెంట్గా ఉన్నట్లు తెలుస్తుంది. దాంతో ఎలాంటి అనుమతులు లేకపోయినా నిర్మాణం యథేచ్చగా కొనసాగుతుంది. ఈ విషయమై రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికా రులను వివరణ కోరగావరకు ఫి ర్యాదులు రాలేదని, ఫిర్యాదు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పడం గమనార్హం. గతంలో నుంచి అక్రమంగా భూములను కబ్జా చేశారు.దానికి తోడు రైతులను కూడా బెదిరింపులకు దిగారు.ఎవ్వరు కూడా పట్టించుకునే నాధుడు కరువయ్యారు. జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ దీపక్ తివారీ అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.ఆ భూమి పై ఉన్న సందేహాలు నివృత్తి చేయాలని,ఎంత భూమి రైతుల పేరు పై ఉంది.ఎంత మాజీ ఆర్మీ మ్యాన్స్ వారికి కేటాయించారు.మిగులు భూమి కబ్జా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు స్థానికులు కోరుతున్నారు.

# అంగన్వాడి కేంద్రాని పరిశీలన

### పిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం ఇవ్వాలి.-1వ వార్డు కౌన్సిలర్ తిరుమలేష్.

అయిజ మార్చి 14 (ప్రజాదర్బార్ ):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం. సురేష్ ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ మాల నర్సింహులు సూచన మేరకు, ఒకటో వార్డు కౌన్సిలర్ కే. తిరుమలేష్ నేడు అంగ న్వా డి కేంద్రాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందే ఆహారం, పరిశుభ్రత, సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పిల్లల ఆరోగ్యం కోసం నాణ్యమైన పోషకాహారం, సమయానికి భోజనం అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు గుడ్లు, పాలు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు.తదుపరి కొత్త పాఠశాలను సందర్శించి విద్యా సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు అవసర సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు."పిల్లల ఆరోగ్యం, విద్యపై శ్రద్ధ సమాజ అభివృద్ధికి కీలకం" అని తిరుమలేష్ పేర్కొన్నారు.నరసింహ, అనిల్, భాస్కర్, పరశురాముడు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.



# జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

## - సిలిండర్లు బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు- పోలీసు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టీమ్ ల ఏర్పాటు తనిఖీలు, పకడ్బందీ చర్యలు: జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) జిల్లాలో గృహ అవసరాలకు ఎల్. పి.జి. గ్యాస్ కొరత లేదని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ వెబ్ ఎక్స్ సమావేశం ద్వారా జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా పౌరసరఫరాల అధికారి కన్వీనర్ గా, జిల్లా ఎస్పీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా రవాణా అధికారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, ఎస్.సి, ఎస్.టి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఆయిల్ కంపెనీల ఆర్ ఎం లు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ నిలువలు సరిపడా ఉన్నాయి అని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి గ్యాస్ సర్ఫరాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసేలా డిస్ట్రిబ్యూటర్లు సరఫరా చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ సెల్లు గురుకులాలు ఆసుపత్రులు అంగన్వాడీలు పాఠశాలలు గ్యాస్ సరఫరా నువ్వు సమస్యలు దళిత కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించి సమీక్షించాలని, గ్యాస్ అవసరం అనుసరించి బుకింగ్ చేసుకోవాలని సూచించారు. పోలీసు పౌరసరఫరాల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ లో విక్రయించకుండా గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను కమర్షియల్ గా వినియోగించకుండా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ పోలీసు శాఖ ద్వారా తనిఖీలు చేపట్టి 28 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ, జిల్లా పౌరసరఫరాల అధికారి గంప



శ్రీనివాస్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జిల్లా నోడల్ అధికారి సూర్యకిరణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో శనివారం మహబూబ్ నగర్ పట్టణం జడ్చర్ల దేవరకద్ర పట్టణాలలో పౌరసరఫరాల డీటీలు ఇతర అధికారులు పోలీస్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన నాలుగు టీంలు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో వాణిజ్యపరంగా వినియోగిస్తున్న 41 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని, 32 కేసులు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.

# మహబూబ్నగర్ నగరపాలక సంస్థ పరిధిలో పరిశుద్ధ కార్యక్రమాలు



(ప్రజాదర్బార్ /మహబూబ్ నగర్) మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలో పలు డివిజన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లు, మురికి కాలువలు శుభ్రపరిచారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ జి మమత కమిషనర్ రామానుజులు రెడ్డి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో కన్నతండ్రిని వేధిస్తున్న కొడుకులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 14 (ప్రజాదర్బార్)ఆస్తి రాసిచ్చిన తర్వాత కన్నతండ్రిని, తల్లిని పట్టించుకోకుండా, కనీసం తిండి పెట్టకుండా వేధిస్తున్న ఇద్దరు కొడుకులపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు....గంగాపూర్ గ్రామానికి చెందిన కొండి నారాయణరెడ్డి (94) కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. పెద్ద కుమారుడు రాజిరెడ్డి సిద్దిపేటలో వ్యాపారం చేస్తుండగా, చిన్న కుమారుడు పరమేశ్వర్ రెడ్డి గంగాపూర్‌లోనే వ్యవసాయం చేస్తున్నాడు. నారాయణరెడ్డి తనకున్న 7 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా (చెరి 3½ ఎకరాలు) రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. వయస్సు పైబడటంతో తమను చూసుకుంటారని ఆస్తిని అప్పగించగా, కొడుకులు మాట మార్చారు. తమను ఒక పాత ఇంట్లో ఉంచి, కనీస సౌకర్యాలు కల్పించకుండా, సరిగ్గా తిండి కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే బూతు మాటలతో తిడుతూ, చంపుతామని బెదిరిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్సై చంద్రమోహన్ మానవత్వంతో స్పందించారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నందున, అధికారులే నేరుగా నారాయణరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఫిర్యాదును స్వీకరించారు.



# రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ అభివృద్ధికి నిధులు మంజూరు

## బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న స్థానిక ప్రజలు





(ప్రజాదర్బార్ /ఉప్పల్) రామంతపూర్ అలాగే వెంకటరెడ్డి నగర్ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ముఖ్యమైన పనులకు నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల సంబరాలు చేసుకున్నారు. నిధులు మంజూరు కి కారకులైన మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కి అందుకు కృషి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రామంతపూర్ వెంకట్రెడ్డి నగర్ పరిధిలో డ్రైనేజీ నిర్మాణం సిసి రోడ్లు బాక్స్ ట్రెన్లు కమ్యూనిటీ సదుపాయాలు స్మశాన అవార్టికల్ అభివృద్ధి లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు 8.36 కోట్ల రూపాయల విలువైన 15 అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయి. ఈ పనులు పూర్తయితే కాలనీలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడడంతో పాటు ప్రజలకు మరింత సౌకర్యం కలగనుంది. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, కొప్పు నరసింహారావు, సురం శంకర్ చాంద్ బాషా శంకరన్న, కేస్ చారి మనీష్, ఆపిల్ శ్రీనివాస్ ,ఆలే రమేష్, ఫయాజ్ ,సమీర, మహేందర్ ,మద్దూరి శ్రీను, సాగర్ ,ముత్యాలమ్మలు రవి, మారుతి, లడ్డు, రామకృష్ణ, బాబురావు ,రాకేష్, మహిళా సోదరీమణులు సంధ్య ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 31.37 కోట్లతో పునరాభివృద్ధి చేయబడుతున్న కాకినాడ రైల్వే స్టేషన్

## దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని విజయవాడ డివిజన్ మీడియా టూర్ లో వెల్లడి- ప్రయాణికుల సౌకర్యాలు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, లాక్ పరాల అభివృద్ధి, విశ్రాంతి హాళ్ల నిర్మాణం జరుగుతోందని సీనియర్ డివిజనల్ ఇంజనీర్ చుండూరి గౌతమ్ వెల్లడి





(ప్రజాదర్బార్/విజయవాడ) విజయవాడ డివిజన్ పరిధిలోని కాకినాడ రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా 31.37 కోట్ల రూపాయలతో పునరాభివృద్ధి చేయబడుతోంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ డివిజన్ శనివారం మీడియా టూర్ నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ చుండూరి గౌతమ్, సీనియర్ డివిజనల్ ఎన్విర్మెంట్ అండ్ హౌస్ కీపింగ్ మేనేజ్మెంట్ ఎం వంశీ కాంత్, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ పి శివప్రసాద్, ప్రజా సంబంధాల అధికారి నుస్రత్ ఎం మంత్రుకర్ తదితరులు ఈ టూర్లో పాల్గొన్నారు. భారత రైల్వే శాఖ అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా దేశంలోని రైల్వే స్టేషన్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా విజయవాడ డివిజన్ పరిధిలోని కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ ను అమృత్ భారత స్టేషన్ పథకం కింద 31.37 కోట్ల రూపాయలతో పునరాభివృద్ధి చేయబడుతోంది. ఇందులో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని విధాలుగా అభివృద్ధి చేయబడుతున్నాయి. అరుణా తన సాంకేతిక ప్రమాణాలతో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా రైల్వేస్టేషన్ల అభివృద్ధి చేయబడుతోంది. కాకినాడ రైల్వే స్టేషన్ లో అత్యాధునిక సౌకర్యాలతో విశ్రాంతి గదుల నిర్మాణం, ప్లాట్ఫారాల అభివృద్ధి, దివ్యాం గు లకు సౌకర్యవంతంగా ఉండే గదులు టాయిలెట్ లు, విశ్రాంతి గదులు, ప్రయాణికులకు డిజిటల్ సౌకర్యం తదితర అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ప్రస్తుతం కాకినాడ రైల్వే స్టేషన్ గుండా ప్రతిరోజు 15 రైళ్లు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. రోజుకు 6000 మంది ప్రయాణికులు ఇక్కడి నుండి రాకపోకలు సాగిస్తున్నారు. మీడియా టూర్ లో భాగంగా భారత ప్రభుత్వం అమృత్ భారతదేశం పథకం ద్వారా దేశంలోని మెజారిటీ రైల్వే స్టేషన్లను ఇప్పటికే మన అభివృద్ధి చేసిందని, రాగల రెండేళ్లలో దేశంలోని దాదాపు అన్ని రైల్వేస్టేషన్లో కొనడానికి చేయడం పూర్తి అవుతైందని అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయడం జరిగింది అని అధికారులు తెలిపారు. రైలు ప్రయాణికులకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ వారికి మంచి రైలు ప్రయాణ అనుభవం కల్పించేందుకు భారతీయ రైల్వేలు అన్ని విధాల చర్యలు చేపట్టాయని తెలిపారు. తాగునీరు టాయిలెట్ల నిర్మాణం తదితర అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ స్టేషన్లోని ప్లాట్ఫారాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయడంతో పాటు అన్ని స్టేషన్ల లో కావలసినన్ని లిఫ్టులు ,ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తున్నారు. కాకినాడ పట్టణ అభివృద్ధికి అనుగుణంగా రైల్వే స్టేషన్ కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రైల్వే లైన్ల అభివృద్ధి, ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కోర్టుల నిర్మాణం, రైళ్లలో వైఫై సౌకర్యం, అత్యాధునిక లైటింగ్, ఆధునిక టాయిలెట్ విధానం తదితర అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# విద్యా విలువల పతనానికి బాధ్యులెవరు

## --తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయులు అంతా ఆత్మపరిశీలన చేయాల్సిన సమయం

జగిత్యాల, మార్చి14,(ప్రజాధర్బార్) నేటి భారత సమాజంలో విద్య అనేది ఉద్యోగం కోసం ఒక సాధనంగా మారినప్పటికీ, ఆ విద్య వెనుక ఉన్న విలువలు మాత్రం కనుమరుగవుతున్నాయి. పిల్లలు చదువుతున్న పాఠశాలలు, కాలేజీలు జ్ఞానం బోధించే ఆలయాలుగా ఉండాల్సిన చోట, అధికంగా మార్కులు రావడం, డిగ్రీలు సంపాదించడం, వృత్తి అవకాశాల కోసం పరితపించడం మాత్రమే లక్ష్యంగా మారిపోయింది. అయితే ఈ మార్పుకు బాధ్యులెవరు? పిల్లల అవ్యవస్థిత ప్రవర్తనకు, నిరుత్సాహానికి, అశ్రద్ధకు, నైతికత రాహిత్యానికి నేరుగా కారణాలు ఎవరు?మనము తరచుగా మొబైళ్ళను, మాధ్యమాలను, మితిమీరిన స్వేచ్ఛను దుయ్యబట్టే ప్రయత్నం చేస్తాం. అయితే అవి ఈ సమస్యలో కేవలం 10% పాత్రధారులే. మిగిలిన 90% బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. పిల్లలను మనము గారభంగా పెంచడం వల్లే వారిలో క్రమశిక్షణ, బాధ్యత, సహనం అనే విలువలు నశించిపోతున్నాయి. పిల్లలకు ఇంటి పనులు చేయడం, సమయానుకూలంగా నిద్రించడం, ఆరోగ్యకరమైన ఆహారం తినడం, వ నా పిల్లాడు మనిషికి చెడు చెయ్యడు, అనే ధీమాతో పిల్లవాడి లోపాలను తేల్చకుండా వెనకేసుకుంటున్నారు. దీని ఫలితంగా వారిలో క్రమశిక్షణ లేదు,సమయపు విలువ తెలియదు,పనికి మాలినత కలుగుతుంది.అలాగే, కొన్ని విద్యార్థి సంఘాలు విద్యార్థుల సంక్షేమం కోసం కాకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం మార్గం తప్పుతున్నాయి. విద్యాసంస్థలలో లీడర్షిప్ పేరు మీద కొంతమంది విద్యార్థుల హింసాత్మక చర్యలు, గుంపులుగా తిరుగుతూ ఇతరులను బెదిరించడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. దీనికి కారణం విద్యార్థి సంఘాల అసలు ఉద్దేశాలను తప్పుగా ఉపయోగించడమే కాదు, కొన్ని రాజకీయ పక్షాల ఆధిపత్య ప్రయత్నాలు కూడాను. ఇది విద్యాసంస్థల పునాది విలువల మీద దెబ్బతీస్తోంది. సమాజాన్ని నిర్మించే విద్యార్థులే విలువల నుంచి దూరమవుతుంటే అది దేశ భవిష్యత్తును ఛిన్నాభిన్నం చేయగలదు.కొంతమంది ఉపాధ్యాయులు కూడా తమ కర్తవ్యాన్ని విస్మరించి బోధనను శిక్షణగా కాకుండా కేవలం సమయం గడపడం కోసం చూస్తున్నారు. విద్యను వృత్తిగా కాకుండా కేవలం ఉపాధిగా భావించడమే దీనికి ప్రధాన కారణం. కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులతో అనుచిత సంబంధాలు, అవినీతిపరమైన ధోరణులు, ప్రైవేట్ ట్యూషన్ల పేరుతో విద్యను వ్యాపారంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇదే సమయంలో నిజాయితీ గల ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి దారులు చూపించే ప్రయత్నం చేసినా, విద్యార్థి సంఘాల ఒత్తిడి, కొంతమంది తల్లిదండ్రుల దౌర్భాగ్యకర దృష్టికోణం, చట్టపరమైన పునాదులున్నాయి. భారత న్యాయ సంహిత(బి ఎన్ ఎస్) ప్రకారం, విద్యాసంస్థల శాంతి భద్రతకు విఘాతం కలిగించే ప్రవర్తనలను నేరంగా పరిగణించవచ్చు. అలాగే, మానసిక వేధింపులు, హింస, వేధింపుల నుండి విద్యార్థులను రక్షించే హక్కు విద్యా చట్టాలలో వున్నది. ఉపాధ్యాయులు లేదా సంఘాలు విద్యార్థులపై ఒత్తిడి తెచ్చే ధోరణికి చట్టపరమైన పరిణామాలు ఉన్నాయి. కానీ అవగాహన లేకపోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడం వల్ల ఈ చట్టాలు నిర్వీర్యమవుతున్నాయి. విద్య అంటే పుస్తక జ్ఞానం మాత్రమే కాదు. , దయా దాక్షిణ్యాలు,సామాజిక బాధ్యత, మనోవైశాల్యం. ఈ విలువలను పిల్లలకు నేర్పించకుండా, పరీక్ష ఫలితాల మీదే దృష్టి పెడితే అది విద్యను అవమానపరచడమే. విద్యా విలువల లోపం వలననే యువత మత్తుపదార్థాలు, ధోరణిమార్పులు, తప్పుడు సంబంధాలు, సైబర్ నేరాలు, మానవత్వరాహిత్యం వైపు జారిపోతున్నది.ఈ పరిస్థితిని మార్చాలంటే ముందుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు, విద్యా పరిపాలన అధికారులు అందరూ ఆత్మపరిశీలన (మనస్తత్వ విచారణ) చేసుకోవాలి. ఒక మంచి పౌరుడిని తయారు చేయాలంటే ఒక కుటుంబం, ఒక ఉపాధ్యాయుడు, ఒక విద్యా సంస్థ కలిసి కృషి చేయాలి. పిల్లలను పాఠశాలకే కాకుండా జీవిత పాఠాలకు కూడా సిద్ధం చేయాలి. ప్రారంభంలో కొంచెం కష్టపడినా, విలువలను అలవాటు చేసిన పిల్లలు జీవితం మొత్తంలో సజీవంగా జీవించగలుగుతారు. వారు దేశానికి గౌరవం తీసుకురాగలుగుతారు. వారిలో సమాజంతో అనుబంధం ఉంటుంది. అందుకే తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులూ, విద్యార్థి సంఘాలూ మీరు ఒక్కసారి ఆత్మపరిశీలన చేయండి. మీరు పిల్లల భవిష్యత్తుకు కట్టిన పునాది బలంగా ఉందా లేక సందిగ్ధమా అన్నదాన్ని తెలుసుకోండి.ఇది సమాజం కోసం కాదు, మన పిల్లల భవిష్యత్తు కోసం మన బాధ్యతగా చేయవలసిన మార్పు.

# జిల్లాలో ౨ వ రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

## - జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో శానిటేషన్ మెరుగుపరచడం , దోమల నివారణ కోసం మందుల పిచికారి, నర్సరీలను సందర్శించి నిర్వహణ చర్యలు



(ప్రజాదర్బార్/మహబూబునగర్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో శానిటేషన్ మెరుగుపరచడం, దోమల నివారణ కోసం మందులు విచారి చేశారు. గ్రామాలలో ఉన్న నర్సరీల నిర్వహణ పనులను గుర్తించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో మొత్తం 16 మండలాలలో 423 గ్రామపంచాయతీ ఉండగా మొత్తం 423 నర్సరీలు ఉన్నాయి. ఇందులో 354 నర్సరీలలో నిర్వహణ పనులను గుర్తించి చేపట్టారు జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించిన సర్వేలో మొత్తం 9082 వీధి కుక్కలను గుర్తించగా వాటిలో 26 కుక్కలకు స్టెరిలైజేషన్ టీకాలు ఇచ్చారు. అడ్డాకుల మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలు ఉ ండగా 17 నర్సరీలు ఉన్నాయి. వీటిలో నాలుగు నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు అలాగే 37 నర్సరీలు ఉన్నాయి. కార్యక్రమం సందర్భంగా ఏడు నర్సరీలలో నిర్వాణ పనులు గుర్తించారు. గ్రామపంచాయతీలలో 990 వీధి కుక్కలు గుర్తించారు. భూత్పూర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలలో 19 నర్సరీలు ఉండగా వాటిలో 15 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 591 వీధి కుక్కలను గుర్తించారు. సీసీ కుంట మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉ ండగా వాటిలో పద్ధతి నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించి చేపట్టారు. గ్రామాలలో 460 వీధి కుక్కలను గుర్తించారు. దేవరకద్ర మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీలలో డ్రైడే పాటించారు. మండలంలో 18 నర్సరీలు ఉ ండగా అన్నింటిలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 468 వీధి కుక్కలను గుర్తించారు. కార్యక్రమంలో భాగంగా గుడిబండ గ్రామపం చాయతీలో నర్సరీ పనులు అలాగే నీటిపారుదల కార్యక్రమాలు నిర్వహించారు. గండీడ్ మండలంలో 27 గ్రామపంచాయతీలలో 27 నర్సరీలు ఉండగా వాటన్నింటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 680 వీధి కుక్కల ను గుర్తించారు. హన్వాడ మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉ ండగా అన్ని గ్రామపంచాయతీలలో డ్రైడే పాటించారు. మండలంలో 35 నర్సరీలు ఉండగా అన్నింటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 5502 వీధి కుక్కలను గుర్తించారు. 21 కుక్కలకు టీకాలు ఇచ్చారు. జడ్చర్ల మండలంలో 45 గ్రామపంచాయతీ ఉండగా అన్ని గ్రామపంచాయతీలలో డ్రైడే పాటించారు. మండలంలో 45 మంది నర్సరీలు ఉ ండగా అన్నింటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 1998 వీధి కుక్కలను గుర్తించారు. కోయిలకొండ మండలంలో 44 గ్రామపంచాయతీలు ఉండగా 44 నర్సరీలు ఉన్నాయి. అందులో 30 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 389 వీధి కుక్కలను గుర్తించారు. కౌకుంట్ల మండలంలో 12 గ్రామపంచాయతీలు ఉండగా 12:30 సిరియలు ఉన్నాయి. అన్నింటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 160 వీధి కుక్కలు ఉన్నట్లు గుర్తించారు. మహబూబ్ నగర్ మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా 24 నర్సరీలు ఉ న్నాయి. అన్నింటిలోనూ నిర్వహణ బండ్లు గుర్తించారు గ్రామాలలో 550 వీధి కుక్కలను గుర్తించారు. మిడ్జిల్ మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా 24 నర్సరీలు ఉన్నాయి. అన్నింటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 497 వీధి కుక్కలను గుర్తించారు. మహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా 22 నర్సరీలు ఉ న్నాయి. అన్నింటిలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 320 వీధి కుక్కలను గుర్తించారు. మూసాపేట్ మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా 15 నర్సరీలు ఉన్నాయి. అన్నింటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 68 వీధి కుక్కలను గుర్తించారు. నవాబుపేట మండలంలో 42 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 42 నర్సరీలు





ఉన్నాయి. అన్ని నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాలలో 711 వీధి కుక్కలను గుర్తించారు. రాజాపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా 24 నర్సరీలు ఉన్నాయి. అన్ని నర్సరీలలో నిర్వాణ పనులు గుర్తించారు. గ్రామాలలో 711 వీధి కుక్కలను గుర్తించారు.

# ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలి కమ్యూనికేషన్( ఐ.ఆర్.ఐ.ఎస్.ఈ.టి) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## శనివారం)నాడు సికింద్రాబాద్ రైల్ నిలయం లో శిబిరం నిర్వహణ

(ప్రజాదర్బార్/హైదరాబాద్) ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ (ఐ.ఆర్.ఐ.ఎన్.ఈ.టి) సికింద్రాబాద్ ఆధ్వర్యంలో మార్చి 14,2026( శనివారం) నాడు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఎంతోమంది అధికారులు ట్రైనీలు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మనం చేసే రక్తదానం వల్ల ఎందరికో ప్రాణదానం చేసిన వారము అవుతామని ఉద్దేశంతో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మానవత్వంతో చేసే ఈ రక్తదానం వల్ల ఎందరితో ప్రాణదానం చేసిన వారం అవుతాం. ఈ రక్తదాన శిబిరం దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయం అలాగే రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. సంస్థ డైరెక్టర్ శరత్ కుమార్ శ్రీవాత్సవ ప్రోత్సాహంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడింది. మొత్తంగా 60 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

